# అభివృద్ధిని ఆదరించండి

- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్
- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి ఎన్నికల ప్రచారం



చిట్యాల : నేరడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పక్కన ఎంపీ బడుగుల లింగయ్య

చిట్యాల, నవంబర్ 6: ప్రజలు విజ్ఞతతో ఆలోచించి సరైనా నిర్ణయం తీసుకోవాలని, నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఓటు వేసి గెలిపించాలని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి మండలంలోని నేరడ, ఎలికట్టె గ్రామాల్లో సోమవారం ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని ఇతర నియోజకవర్గాలకు చెందిన నాయకులను చూసి ఓటు వేస్తే ఇక్కడ అభివృద్ధి కుంటుపడుతుందని, అరాచకం రాజ్యమేలుతుందని అన్నారు. సొంత లాభం కోసం కాకుండా అభివృద్ధి, కార్యకర్తలు పడుతున్న ఇబ్బందిని చూడలేకనే తాను పార్టీ మారానని ప్రజలకు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తూ వందల కోట్ల నిధులను తీసుకువచ్చిన ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశానని వివరించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తనను ఓడించాలని కక్షగట్టి అక్రమ వలసలకు తెర తీస్తున్నారని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ఎన్ని డబ్బులు వెదజల్లినా నకిరేకల్‌లో బీఆర్ఎస్‌దే విజయమన్నారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ మర్ల అలివేలూరాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, ఎలికట్టె సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య, ఎంపీటీసీ గొలనుకొండ దశరథ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు కల్లూరి మల్లారెడ్డి, నాయకులు కొలను వెంకటేశ్, సన్యాసిరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దు

నార్కట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయ మాటలకు ప్రజలు మోసపోయి గోసపడొద్దని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కొండపాకగూడెం గ్రామంలో సోమవారం ఇంటింటికీ వెళ్లి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లెంలలో ఉదయ సముద్రం ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయిందన్నారు. ప్రాజెక్టు ట్రైలర్ రన్ విజయవంతం కావడంతో సంతోషంగా ఉందని లక్ష ఎకరాలకు సాగు, తాగునీరు అందుతుందని అన్నారు. పల్లె ప్రగతితో గ్రామాలు కూడా ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను, మూడోసారి తనను ఎమ్మెల్యేగా తెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



నార్కట్‌పల్లి : కొండపాకగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నానని ప్రతీ గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులు చేశానని అన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ ఏదో రకంగా ప్రభుత్వ సంక్షేమం అందుతుందని అన్నారు. ఐకేపీ కేంద్రాల వద్ద ధాన్యం ఆరబోస్తున్న రైతులతో కాసేపు ముచ్చటించారు. అకాల వర్షం సంభవించక ముందే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ యానాల అశోక్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక

చిట్యాల : మండలంలోని నేరడలో సీపీఎంకు చెందిన దాదాపు 20 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రూపని శ్రీను, రూపని రామచంద్రం, వరికుప్పల రాములు, వరికుప్పల ఇద్దయ్య, నర్సింహ, విజయ్, అశోక్, మధు, ఆంజనేయులు ఉన్నారు.



కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

# సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- కాంగ్రెస్, సీపీఎం, బీఎస్పీ నాయకులు చేరిక

గరిడేపల్లి, నవంబర్ 6 : సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. యరగాని గుర్వయ్య, బెక్కం విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని రాయినిగూడెం గ్రామ కాంగ్రెస్, సీపీఎం, బీఎస్పీ పార్టీలకు చెందిన 32 కుటుంబాల వారు సోమవారం ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దోసపాటి కరుణాకర్, రామచంద్రమ్మ, పిడమర్తి వీరస్వామి, నాగరాజు, పుల్లపురి నర్సింహారావు, రజిత, దోసపాటి యశోద, అమరవరపు వెంకయ్య, ధనమ్మ, సునీత, అలివేలుతో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, నాయకులు గుత్తికొండ వెంకటరమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ముప్పారపు రామయ్య, మండల మహిళాధ్యక్షురాలు గందె వినోద పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నకిరేకల్ ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే : బూడిద భిక్షమయ్యగౌడ్

రామన్నపేట, నవంబర్ 6: నకిరేకల్ నియోజకవర్గ నాయకులు డబ్బుల ప్రలోభాలతో పార్టీ మారిన ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌కే మద్దతు పలుకుతున్నారని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్‌కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు విజ్ఞులని అభివృద్ధి, సంక్షేమానికే పూర్తి మద్దతు పలుకు తున్నారన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి టిక్కెట్లు అమ్ముకొని రేటెంతరెడ్డిగా మారీడాన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తమ అక్రమ సంపాదనతో అంగట్లో పశువులకు కొనట్లుగా నాయకులను కొంటు రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతున్నారని ఘాటుగా విమర్శించారు. దళిత ఎమ్మెల్యేను ఇబ్బంది పెడుతున్నారని ప్రజలు ప్రతిది గమనిస్తున్నారన్నారు. ఎన్ని అడ్డంకులు, అక్రమాలు చేసిన నకిరేకల్‌లో గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి పోశబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షకార్యదర్శులు పోతరాజు సాయి, జాడ సంతోష్, సర్పంచ్ రేఖ యాదయ్య, ఉప సర్పంచ్ పొడిచేటి కిషన్, నాయకులు బందెల రాములు, బత్తుల వెంకటేశ్, సాల్వేరు అశోక్, మిర్యాల మల్లేశం, ఇనాయత్‌బేగ్, బాలగోని శివ, లవణం రాము, గోదాసు ప్రవీణ్, ఆవుల నరేందర్, గర్దాసు విక్రమ్, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్‌రెడ్డి, జెట్టి శివప్రసాద్, చెరుకు ఉపేందర్ పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

శాలిగౌరారం, నవంబర్ 6 : పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి చీనానాయక్ కోరారు. మండలంలోని మాదారం కలాన్‌లో సీసీఐ ఆధ్వర్యంలో టీఆర్ఆర్ కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పత్తి సాగు చేసిన రైతులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్య క్రమంలో సీసీఐ ఇన్‌చార్జి ఆసీస్, తానం జోజిరెడ్డి, రైతులు ఉన్నారు.

## నకిరేకల్‌లో ఒక నామినేషన్ దాఖలు

నకిరేకల్, నవంబర్ 6 : నకిరేకల్ నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి సోమవారం ఒక నామినేషన్ దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని ఆర్ఓ కార్యాలయంలో సోమవారం బీఎస్పీ నుంచి మేడి ప్రియదర్శిని నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ సహాయ ఆర్ఓ గుగులోతు ప్రసాద్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తికి మద్దతుగా ప్రచారం



చిట్యాల: మెడికల్ దుకాణంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రామన్నపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిట్యాల, నవంబర్ 6 : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య పిలుపు నిచ్చారు. చిరుమర్తి గెలుపు కోసం సోమవారం చిట్యాల పట్టణంలో వ్యాపార సంస్థలలో ప్రచారం నిర్వహించారు. ప్రతి దుకాణం తిరుగుతూ నియోజకవర్గంలో చిరుమర్తి చేసిన అభివృద్ధిని వివరిస్తూ వారు ఓటు అభ్యర్థించారు. చిరుమర్తిని గెలిపిస్తేనే నియోజకవర్గం ప్రశాంతంగా ఉంటుందని, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతాయని అన్నా రు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండె సైదులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, పట్టణాధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, నాయకులు గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, జిట్ట బొందయ్య, సైదులు, రంగా వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఆనంద్ పాల్గొన్నారు.

### రామన్నపేటలో..

రామన్నపేట : బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడోసారి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అసెంబ్లీకి పంపాలన్నారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పోతరాజు సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ గొరిగె నర్సింహ, ఉప సర్పంచ్ పొడిశెట్టి కిషన్, మాజీ మండలాధ్యక్షుడు బందెల రాములు, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, మిరియాల మల్లేశం, ఎస్.కే చాంద్, జాడ సంతోష్ కుమార్, గోదాసు ప్రవీణ్, పెండం వేణు, ఆముద లక్ష్మణ్, బాలగోని శివ, కల్లూరి నరేశ్, లవణం రాము, మీర్జా ఇనాయత్ బేగ్, అన్వర్ పాల్గొన్నారు.

## సీపీఎం అభ్యర్థుల ఖరారు

నల్లగొండ ప్రతినిధి, నవంబర్6(నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోరుకు సిద్ధమైన సీపీఎం నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి జిల్లాలో అయిదు స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఇప్పటికే ఆ పార్టీ ప్రకటించింది. మిర్యాలగూడ నుంచి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ నుంచి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నకిరేకల్ నుంచి సీనియర్ నేత బొజ్జ చిన్న వెంకులు, భువనగిరి నుంచి ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొండమడుగు నర్సింహలను అభ్యర్థులుగా ప్రకటించారు. హుజూర్‌నగర్‌కు మల్లు లక్ష్మి (ఐద్వా రాష్ట్ర సెక్రటరీ) కోదాడకు సంబంధించిన అభ్యర్థిని ఇవ్వాళ ప్రకటించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు.

## ఆర్థిక సాయం

శాలిగౌరారం, నవంబర్ 6: మండలంలోని ఊట్కూర్ గ్రామానికి చెందిన నేరటి సతీశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. దాంతో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్వర్యంలో రూ.10 వేలు సోమవారం బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మామిడి సర్వయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల రామచంద్రు, మహేశ్వరం వెంకన్న, మాజీ సర్పంచ్ వేముల శైలజాఅశోక్, కప్పల శ్రీధర్, భూపతి యాదయ్య, వేముల మనోజ్, రామ్మోహన్, ఈర్ల కిరణ్ ఉన్నారు.